13687

ఉపోద్ఘాతము

ఐహికాముష్మిక సుఖంబులు వాంఛించు ప్రతిమానవునకు దైవప్రార్థనయే శరణ్యము. క్రతువులొనరించినను బెక్కువితరణములిచ్చినను బరమేశ్వరారాధనకు సాటిరావు. అట్టియీశ్వరు ననేకులనేకరీతుల ధ్యానించుచుందురు. సామాన్యముగా నట్టిధ్యానమునకుఁ జిరకాలమునుండి తెలుంగుదేశమున శతకపద్యంబు లుపయోగింపఁబడుచున్నవి. ఏతత్ప్రకారముననే ప్రతికవియుఁ దనయిష్టదేవతను గుఱించి శతకము చెప్పియున్నాఁడు. అట్టిశతకములిప్పుడు వేనవేలుకలవు. ఈశతకకర్తలు శ్రీరామచంద్రోపాసకులు. అట్లగుట శ్రీరామచంద్రునిగూర్చి భక్తిపరవశ ధ్యానములతో నింపివైచిరి. (ఒడీ) అను నక్షరము యతిస్థానంబున నుంచికొని యాద్యంతమువరకుఁ బోషించిరి. శైలి మృదుమధు రసప్రబోధితమై, భక్తిరసప్రధానమై, లోకవృత్తగర్భితమై, యస్ఖలితమై, పాఠకుల నానందకందళిత హృదయారవిందులఁ గావించును. ఏతత్కవులు ప్రాయమునఁ జిన్నలయ్యు సంస్కృతాంధ్రములఁ బ్రౌఢులు. వీరి స్వగ్రామము ఆదిపూడి. వీరియింటిపేరు ఆదిపూడివారు కాకున్నను, గారణాంతరములచే వీరు ద్వాదశవత్సరములనుండి స్వగ్రామమున నివసింపకయున్నను, దమచిన్ననాఁటి సహవాసక్రీడా

విశేషములు, తమజన్మభూమిపైఁ దమకుఁగల యభిమానము దేశికము గలిగించ "ఆదిపూడి సోదరకవుల" ను పేరుపెట్టికొనుట యెంతయుఁ బ్రశంసార్హము. ఆదిపూడిగ్రామమునకును అందలి హితబాంధవ జనమునకు నఖండకీర్తిని గలిగించిన యీసోదరుల జన్మగ్రామప్రేమ యతీతము. ఒకతల్లిగర్భమున గలిగినవారలనేక స్థితులనుండుటఁ జూతుము. సోదరులిద్దరిట్టికవులగుట వారిజననీజనకుల పూర్వజన్మకృత పుణ్యఫలఁబని ననతిశయోక్తియేమి? ఏతద్గ్రంథ ముద్రణకువలయు ధనమొసంగి శ్రీరామచంద్రక రుణాపాంగదృష్టికిఁ బాత్రులైన మహారాంజరాజశ్రీ యం. యల్. నరసింహారావు పంతులుగారెంతయు ధన్యులు. వారికాయురారోగ్య భాగ్యములు గలుగుఁగాత.

ఇట్లు సుజనవిధేయుఁడు,

మునపల్లె నాగేశ్వరరావు, బి. ఏ.

జిల్లాకోర్టు వకీలు.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

శ్రీరామచంద్రప్రభు శతకము.

శ్రీ సీతాసతి యంకమందొనరవాసిన్ లక్ష్మణాఖ్యుండుదా
భాసిల్లన్ గొడుగై త్రిపీవనవిడన్ బార్శ్వస్థులై కైకజుం
డాసౌమిత్రియు గాఢ్పుపట్టినుతిఁజేయన్ బేరమందున్ననీ
వేసర్వాత్మకమైనబ్రహ్మమవు తండ్రీ! రామచంద్రప్రభూ!

శా. ఆమోదంబున బ్రహ్మనాభికమలంబందున్ వసింపంగ శ్రీ
రామారత్నము వత్సపీఠికపయిన్ రాజిల్లఁ బార్శ్వంబులన్
బ్రేమన్ భక్తులు గొల్వఁ బాలకడలిన్ శేషేంద్రుపైబండునీ
వేమూర్తిత్రయ మీవెదైవమవు దండ్రీ! రామ. 2

మ. పరమోత్కృష్టపదంబు, వైభవము, శుంభచ్ఛౌర్య గాంభీర్యముల్
వరవాగ్వైభవము, పాండితీగరిమ, విశ్వవ్యాప్తమౌ కీర్తి, పై
నరిమద్వర్గజయంబు, నిత్యమగుబ్రహ్మైశ్యంబు, ప్రాపించెడిన్
దిరమౌచిత్తముతోడ నిన్ గొలువఁ దండ్రీ! రామ. 3

మ. హరియంచున్ హరుడంచు భిన్నమతులై యన్యోన్యవైరంబు గొం
డలుచూపింతురు సౌలి తారకముకాదన్ జీవబోధించె శ్రీ
హరరామేశ్వరమందుఁ గోల్చె శివు నన్యోన్యప్రియుం బెన్కొజా
లెఱుఁగన్ జాలి, సదానినున్ గొలుతుఁ దండ్రీ! రామ. 4

మ. అనినోడించిచమూసమూహములు రాజ్యభ్రష్టులన్ జేయనిం
ద్రునినాశాపతులన్ దశాననుఁడు పేద్రుల్ విన్నఁ బ్రార్థించియుం
టన, యాదిత్యులఁ బ్రోవఁ బంక్తిరథునింటన్ మూర్తులైనాల్గుపు
ట్టినవిష్ణుండవు, రాజమాత్రుఁడవె? తండ్రీ! రామ. 5

మ. క్షణసౌఖ్యంబునకాసఁ జేసి వ్రతభంగంబొందిపెక్కేండ్లకా
ననసీమన్ బెనుబండయైనమునికాంతన్ హల్యఁగాహల్యతన్
వనితన్గా నొనరించి పాదహతివిశ్వస్తుత్యతన్ జెన్నుమీ
ఱినవిష్ణుండవు, రాజమాత్రుఁడవె? తండ్రీ! రామ. 6

మ. మునురాత్రించరుఁడొక్కఁడేగితొలివేల్పున్ నిద్రబోనిచ్చివే
దనిధిన్ దొంగిలియబ్ధిడాఁగ నురుమత్స్యాబాహుఁజక్కాడిదై
త్యుని, నాధ్యాత్మికబోధతాయుపనిషత్తుల్ బ్రహ్మకర్పించియుం
డినవిష్ణుండవు, రాజమాత్రుఁడవె? తండ్రీ! రామ. 7

మ. వనధిన్ దచ్చెడువేళ లోకములుక్షోభన్ జెందవారింపఁగన్
ఘనకూర్మాకృతిఁబృష్ఠభాగమున వీఁకన్ మంధరంబెత్తిమో
హినివై దైత్యులమోసగించియమృతంబిందాదులున్ ద్రావఁబె
ట్టినవిష్ణుండవు, రాజమాత్రుఁడవె? తండ్రీ! రామ. 8

మ. మునులన్ గొట్టియమర్త్యులన్ గెలిచిదుర్బోధల్ ప్రతిష్ఠించివే
దనివెన్నుండు, ధరిత్రిఁజాపఁగ హిరణ్యాక్షుండుచుట్టంగఁ బె
ల్లనిదా గొప్పవరాహరూపమునఁ ద్రెళ్లన్ జేసి భూబాధఁదీ
ర్చినవిష్ణుండవు, రాజమాత్రుండవె? తండ్రీ! రామ. 9

మ. నిను ధ్యానించుచు నీవెదిక్కనిసదా నీస్తోత్రముల్ సేయుపు
త్రునిదాడించివెసన్ హిరణ్యకశిపుండున్ వెన్ను నీస్తంభమం

మునఁజూపింపుము నానృసింహమయి దైత్యుఁ ద్రుంచి ప్రహ్లాదు నే
లిన విష్ణుండవు, రాజమాత్రుఁడవె? తండ్రీ! రామ. 10

మ. ఘనబాహాపటుశక్తి నింద్రపదవిన్ గైకొన్న వైరోచనున్
గని యాచించి పదత్రయంబు వటువై, కొల్పించి విశ్వాకృతిన్
దనుజున్ ద్రొక్కి రసాతలంబునకు, నానాకేశు రక్షించి యుం
డినవిష్ణుండవు, రాజమాత్రుఁడవె? తండ్రీ! రామచంద్ర. 11

మ. తనరన్ గ్రూరగలుదుష్టులై నృపులు పృథ్వీం సార్థమై పట్టియున్
జనకుం జంపుట గండ్రగొడ్డలి మెయిన్ సర్వక్షమానాథ ఖం
డనమున్ జేసి శిరంబులన్ దినమ్ము జెందన్ దండ్రికై మొట్టుక
ట్టినవిష్ణుండవు, రాజమాత్రుఁడవె? తండ్రీ! రామచంద్ర. 12

మ. వనరన్ ద్వాప్రపతి కాఘదీర్పునుచున్ బల్నాలుహాపద్మయం
బున శ్రీకృష్ణహలాయుధాభిధలతోఁ బొల్పారి సాధి దు
ష్టపసంఘంబు వధించి పాండవుల కైశ్వర్యంబు సంధించియుం
డినవిష్ణుండవు, రాజమాత్రుఁడవె? తండ్రీ! రామచంద్ర. 13

మ. ఘనమాద్యంతము లేనిదై ప్రబలమోక్షప్రాప్తికిన్ మూలమై
చను నీయార్యమతంబు భంగపడుచున్ జల్పింపదుష్టాళిబు
ద్ధు నిరూపమ్మున నుద్ధరించి వినుతిస్తోమంబులన్ బొందియుం
డినవిష్ణుండవు, రాజమాత్రుఁడవె? తండ్రీ! రామ. 14

మ. అనిలోద్ధూత తృణంబువోలె నచలంబైనట్టి ధర్మంబు దు
ర్జనబోధాత్మక సంఘసంస్కరణ దౌర్భాగ్యమ్ము చేఁ గాఁగని
ష్ఠను రక్షింపఁగ దాత్రిఁ గల్కి నగుచున్ జన్మింతు నేనంచు నా
డినవిష్ణుండవు రాజమాత్రుఁడవె? తండ్రీ! రామచంద్ర. 15

శా. దృశ్యంబైన జగంబదేకతసవర్తించుఁ? సృజింపంబడుఁ
వశ్యంబై సకలంబు దేనికి? నభిప్రాయాంతరంబేల? యా
వశ్యంబెయ్యది వార్యసృష్టి లయసంప్రాప్తంబు చేకూర? సా
దృశ్య బేర్పడ నాకుఁ జెప్పఁగదె తండ్రీ! రామచంద్ర. 16

శా. ఆజన్మంబొకఁడొందు శ్రీనిముఖ్యొకఁడందుఁ దరిద్రత్వముఁ
దేజంబొందు శరీరమందునొకఁడుఁ నిత్యంబునంగష్టతఁ
దాజాలఁ శ్రమ మొందు వేఱొకఁడు విస్తారంబుగా భేదమే
యేజాడఁగననుండెనేకతము? తండ్రీ! రామచంద్ర. 17

మ. జనియించెఁ జనుఁడేమికారణమునఁ సర్వంసహా చక్రమం
దునవిఘ్యుక్తము లేవి? నిర్వహణమందుఁ దప్పగానేల? త
ప్పనిభావించియుఁ జేయనేటికి? మహద్వ్యత్ జ్ఞానమెట్లబ్బు? కో
రినవాఁడఁ వచియింపఁగాదగును తండ్రీ! రామచంద్ర. 18

మ. కన, నేగానియు ధర్మమిచ్చుటకునై కాంక్షింపకున్నట్టి లు
బ్ధుని, లక్షాధిపతింబొనర్తు వసిశంబుఁ దానముఁ జేయువా
నిని, నిష్ప్రచ్ఛరమందు మంతువదినినిస్తంద్రమాహాత్మ్యమా
నె? నిలింపాభినుతా! వచింపుమయ తండ్రీ! రామచంద్ర. 19

శా. భేదంబుల్ బహురీతుల జెలఁగు భావింపం జనంబందులఁ
వేదంబుల్ గొలనమ్ము వారలు ఖురాఁ ప్రేమించువార్ బైబులుఁ
వాదింపంగలవారు భాష, విధులే వ్యాఖ్యానమైయుండఁగా
దేదూషింతురొకళ్లొకళ్లరయఁదండ్రీ! రామచంద్ర. 20

శా. ఎద్దానిఁ దెలియంగనేర్చునెడ నెంతేనిఁ సుఖంబబ్బునో?
కష్టో? లేదో? యటంచు శంకచననో? కాంచఁ జగత్సృష్టికా

నెద్దో మూలమెఱుంగనేనో? సకలంబెద్దానవర్తించునో?
యుద్దానన్ దగునంచుఁ జెప్పఁగదె? తండ్రీ! రామచంద్ర. 21

మ. అతిసూక్ష్మంబయియుండు చందములనేత్రానందమౌ గొల్పు జీ
వతతిన్ సృష్టియొనర్పనేల? ప్రతిజీవందున్ సుషుప్త్యాశనం
బెతగన్ బొందు, గతంబెవచ్చు మఱలన్ హీనోన్నతుల్ చక్రవ
ర్తితముల్ చిత్రముగాదె నీమహిమ తండ్రీ! రామచంద్ర. 22

మ. కకుబంతంబులహారకాంతులు చెలంగన్, బద్మసంఘంబుపై
బ్రకటింపన్ జయలక్ష్మినిష్ఠులు, ప్రభన్ భాసిల్లఁగాఁ గాంచియున్
సికపిడన్ దిలకంబుజాల శశికై చేఁజాచు నీశైశవం
బెక్క్రుపాంభోనిధినిత్యమేఁ దలఁతు దండ్రీ! రామచంద్ర. 23

శా. పాత్రంబుల్ పరమందుఁ బూసియను జన్మల్ శోడ గానేగియున్
జిత్రంబుల్ దళుకొత్తనేర్చు కళలన్ శీఘ్రంబుగా నొజ్జపై
బత్తిన్, దల్లిదండ్రికిన్ ముదము నీబాల్యంబు ఆసంగెన్ లస
ద్వృత్తిన్ గొల్చెదఁ గాన రాఁగదవె తండ్రీ! రామ. 24

మ. క్షితినాథుల్ పోనరింపకుండిన, జయశ్రీనిల్లాఱుఁ జాపంబు మం
డిత దోర్దండ బలాతిరేకమున ఖండింపన్ క్షమాజాతశో
భితయై హారమలంకరింపఁ గడు సుప్రీతిన్ జనంబుల్ ప్రమో
దితులై నిన్నుతియింపరే చెప్పుమ? తండ్రీ! రామచంద్ర. 25

మ. మతిలేకించుకఁ గాకుఁడన్ ఖలుఁడు దుర్మార్గంబుగా వింప న
మ్మతిలాలించితి బాణమొక్కఁడియుఁ జంపన్ లేక యూష్ట్రుని న
చ్యుతమా కీరితి "రామబాణము"నునారోక్తిన్ ధరన్ బొదునో
ల్పితివేమంచు నుతింపఁజాలుదును దండ్రీ! రామచంద్ర. 26

మ. విలసిల్లన్ ధరఁ బ్రాణమానవులు నిర్వేదింతురంచెంచి స
త్కులశాంభోనిధిలోమహోగ్రవిషయుక్తంబైనభోగీంద్రుపై
నెలమిన్ బండెదవార? మానవుగదా కృష్ణావతారంబునన్
పెంగన్ జేసినజిత్తులన్నియును దండ్రీ! రామచంద్ర. 27

మ. శనిదుర్మార్గుఁడుండు, దేవశవినీచస్థానమందుండె, దు
ష్టనికృష్టుల్ మఱిరాహుకేతువులు, కష్టంబుల్ నిజంబంచు, ప్రే
క్షను లెక్కింతురు మూఢచిత్తులదియేలా? నీకులన్ బ్రోవఁబూ
ననినీవుండఁగ నంతయుంగలదె? తండ్రీ! రామచంద్ర. 28

మ శనియొక్కంటఁ గుజుండు రెంట, గురుఁడో జన్మంబు,
నాల్గింట దు
ర్జనుఁడై చంద్రుఁడు పేటకంటబుధుడున్ రక్తాంగుఁడుండాదటన్
మిము కెంపేసిఁట దైత్యులంతనిలువన్ గింపద్భయంబొందఁగా
శనినన్ జూడనొయంచు భీతిచెతఁ దండ్రీ! రామచంద్ర. 29

శా. హా! సొమ్ముల్ రతనాలు దెచ్చితివె నాకై యంచు పిల్లాలు, మా
కై సొమ్ముపైనవి గుడ్డలిచ్చితివె యంచాత్మేచ్ఛవుల్ తిండికై
కాసైనన్ గలవంచుఁ దల్లియుఁగటా కొంకింపఁగా నేలకో
యీసంసారములన్ సృజింతివి? తండ్రీ! రామచంద్ర. 30

మ. ప్రబలన్ గుత్సుకశుద్ధమైకపము శాస్త్రజ్ఞుండు వైద్యుండు నా
డిం బరీక్షించియు లాభమేమనఁగఁ జింతిల్లంగ సద్బాంధవుల్
"లభ్యాలభ్య"యసినెత్తిమోదికొనిభార్యాపుత్రులేడ్వంగనిన్
విబుధారాధ్యు స్మరింపఁగాఁదరమె? తండ్రీ! రామచంద్ర. 31

శా. జ్ఞానంబేమియు లేనికాలమున నేఁగావించితిన్ దప్పులె
న్నో నిన్ గుర్తిడిచేయు తప్పులకు నెందున్ లెక్క లేకుండెన
వ్వానిన్ సైరణసేసి యింకనటుసల్పన్ బుద్ధిపోసిక యెం
తేనిన్ దయఁజూపవేడెదను దండ్రీ! రామచంద్రప్రభూ. 32

మ. సుతుఁడంధుండొ; కురూపియో; వటువొ; గుజ్జో;
కుంటియో; పిత్తధీ;
యుతుఁడో; దుర్బలుఁడో; కుమాయికగుణుండో; లేక దారిద్ర్యసం
భృతుఁడో; యా జనకుండు దల్లి కేవగటు ద్రోయించునే కదా! యౌర! యా
నె తలంపంగఁ దరంబు నీను హీను? తండ్రీ! రామచంద్ర. 33

మ. వ్రతశీలుండగు నంబరీషుఁగని దుర్వాసుండు కోపించి దు
ర్మతియై కృత్యను బంప నాతఁడు "మహాత్మా" యంచు నిన్ వేఁడఁ బం
చితిచక్రంబడి మానిగర్వమును నాంచెన్ గాదె? యిట్లాత్రి నీ
హితులౌ వారికిఁ గష్టముల్ గలవె? తండ్రీ! రామచంద్ర. 34

శా. మోక్షాసక్తజనాళి రక్షణము నాపూర్వాఘమాక్షీతం
బక్షీణప్రతిభాసమక్షము విపత్క్ష్మాహీశభేదమ్మున్
రక్షోదుర్ఘతకులక్షయంబు సుజనప్రాణావనోత్సాహమున్
శిక్షోపాయము రామనామమిలఁ దండ్రీ! రామచంద్ర. 35

శా. మాయామేయ జగంబునన్ బడి జనుల్ మానంబు
వోనాడియున్
రోయన్ దజ్ఞులు నీచదైవములకు మ్రొక్కంగనేలా? యేదో
చాయన్ మ్రొక్కిన నీకు మ్రొక్కవలె మోక్షంబిచ్చినన్ వేగ నీ
వేయూయన్ వలె నెవ్వరిఁ గలరు? తండ్రీ! రామచంద్ర. 36

మ. నరసన్ జేరి మహోమహోగ్రతర భాస్వద్దేహ కాలుండు దు
ర్భరపాశంబును దండమున్ గొని నన్ బాధించు నాకాలమం
దురహిన్ నిన్నుతియింపఁ జాలుదునొ లేనో యిప్పుడే యొక్కసా
రి "రమేశా! రఘురామ!" యంచనెదఁ దండ్రీ! రామచంద్ర. 37

మ. హితుఁ డెవ్వాఁడు? కుమారి యెవ్వతె? సుతుం డెవ్వాఁడు? తోఁబుట్టువె
వ్వతె? భృత్యుం డెవఁ డన్నదమ్ములు నెవ్వారల్ వరారోహ యె
వ్వతె? ప్రాణంబులు నో పుశప్పుడు, తరింపన్ జేయలో కాళినం
డితిపీవొక్కఁడ వేతలంచెదను దండ్రీ! రామచంద్రప్రభూ. 38

శా. మాయావృత్తజగంబె మోక్షమని సంభావించి దుర్భాగ్యులై
జాయాపుత్ర హితాళి పోషణకళాసామర్థ్య మొప్పారఁగన్
డాయన్ బోకయమాలతుంబు, భువినిన్ బ్రార్థింప స్వర్గంబురా
దే? యెవ్వారలకైన నిక్కముగఁ దండ్రీ! రామచంద్ర. 39

మ. ఒకఁడా యెన్ ధరణీతలేశ్వరుఁడు, వేఱొక్కండు లోకేశుఁ డా
టకుఁ గాంచెన్ వర, మొక్కఁ డందె దివి, గండం డయ్యె నింకొక్కఁ డీ
వకృపన్ జూడనటంచు వాక్యముల వేలా? నాకునన్ బ్రోవఁగా
దెకనన్ నీమహిమంబు వెల్వడుట, తండ్రీ! రామచంద్ర. 40

శా. ఆరాధింపఁగనిన్ గుటుంబకరనో గ్నాగ్ని ప్రభల్ మైకొనన్
గారుణ్యామృతసారగుంభిత కటాక్షశ్రీలఁ బో కార్చి స్వ
ర్గారోహంబుజశాళికిచ్చు నినుభక్త్యావేశతన్ గొల్వనే
శ్రీరాజీవభవుండ నౌదునొకొ? తండ్రీ! రామచంద్ర. 41

మ. నిజమేఁ బల్కెద బాహులె త్రిదితిజానీకాతి గర్వాపహా
ర! జగద్రక్షక! లోకపూజిత! వినీలశ్యామ! విశ్వాత్మకా!
నిజభక్తావన! నీవె దైవము సుమీ నిఖిలారవ్వారు వా
రిజగర్భాండము నుద్ధరింపగను దండ్రీ! రామచంద్ర. 42

శా. స్వామీ! నిన్ స్మరణంబు సేయు మదినెంచన్ మన్మనసంచరత్
కామక్రోధవిమోహలోభ మదమాత్సర్యంబులెంతేనియున్
వేమా అడ్డము వచ్చి విఘ్నములఁ గావించున్ గదా! నన్నెటుల్
నీమర్మంబెఱిఁగించి ప్రోచెదవొ? తండ్రీ! రామ. 43

శా. ఏమంచున్ వచియింతుఁ, గామరహితుండే యారయుంగాక నీ
దౌ మహాత్మ్యము మూఢుఁ డారయఁ గలండా? క్షీరనీరంబులన్
బ్రామాణ్యంబున వేఱుచేయఁ గరాళంబొందఁ గాఁజాలుగా
నీమార్జాలము చాలునే యెప్పుడు? తండ్రీ! రామ. 44

శా. కాష్టంగలవాఁడు రాముఁడొకఁడే కాంచన్ నిజంబీవదే
లా? పల్మాఱు జపింపవన్నఁ బెడమార్గంబూని యెల్లప్పుడున్
శాపాత్మ్యుండు వినందు సూకరముదాఁ బంకంబునే మెచ్చుఁగా
నీ పన్నీరును మెచ్చునే యెప్పుడు? తండ్రీ! రామ. 45

మ. పరమోత్కృష్టత వేదశాస్త్రచయమున్ వల్లించినన్
నిన్ను హృత్
సరసీజంబున నిల్పఁడేని నదివ్యర్థంబౌనుగాదే మహో
త్కరశాకంబులు భీమపాకమునన్ గానీయు ముప్పేయరే
నిరవంతైన రుచించునే యెప్పుడు? తండ్రీ! రామ 46

మ. జననంబాదిగ దుష్టకార్యముల నార్జన్ జేయుచున్నట్టి పా
పుని సత్కార్యములన్ బొనర్చి రఘురామున్ లోన ధ్యానింపుమ
న్నను వేమాఁడిపకున్ జలంబిడినయంతన్ బాగుగాఁ గాకునా
నెను, భగ్నగ్గనిమండ దేయెప్పుడు? తండ్రీ! రామ. 47

మ. ఘనుఁడేమైన మహానుభావుఁడయినన్ గష్టాత్ముఁడై పోవునీ
వనయంబున్ దయఁజూడవేని మును రాజ్యంబెల్లఁ గోల్పోయి యో
జను భార్యన్ సుతు విక్రయించి యల హరిశ్చంద్రుండాఁగెన్ వల్లకా
టిని సంచారము సేసియుండఁడొకో? తండ్రీ! రామ. 48

మ. శతజన్మంబులనుండి నేజలుపు దోషప్రక్రియల్ పర్వతా
కృతి నానాఁటికి వృద్ధిఁ బొందుటలిదే యూహించి మిన్నాగిలి న
ట్లుతలన్ గొంకుదుఁ, దన్నగంబు దెసఁ టున్ దత్త్వత్పద ధ్యానచో
దితశక్త్యంద్రమునన్, గృపం గనుము తండ్రీ! రామ. 49

శా. పాపాగ్నిచ్ఛట లెల్ల మిన్నోసియెుఁ దాపంబద్ధిమెండాయె బ్రా
ణాపాయమ్ము ప్రసంగు చిహ్నముల వే నూవిర్భవించెన్ సుపా
ఖ్యోపాయంబిఁక వేఱు లేమినోలుతున్ యుష్మత్కృపాసారము
ద్దీపింపంగ శ్రమంబు బాపఁగదె తండ్రీ! రామ. 50

మ. తగవ్యత్యస్తముగా "మరా" యనుచు మస్తర్షుల్ ప్రబోధింపసో
కఁగ నాల్కన్ సకలంబు మైమఱచియున్ గష్టాసి ధ్యానించుచోన్
ముగులన్ బుట్టలు వెట్టి చెట్లు మొలవన్ నీనామమున్ బాయఁడ
య్యెఁగదా! మేటికిరాతుఁడచ్చెరువు తండ్రీ! రామ. 51

మ. ధనమే మూలము ధారుణీస్థలికి విత్తంబేమి లేకున్న జీ
వనమున్ జేయుట దుష్కరంబనుచు విస్ఫారవ్యథాసీసితా

త్మనుగుందురే నిరుపేద చోరభయజాతక్లేశతఁ బీదనో
లెనటించుఁ ధనవంతుఁ డచ్చెరువు తండ్రీ! రామ. 52

మ. ఒదవుఁ గష్టములింటనుండనని, లోనూహించి తప్పించుకో
గదురఁ మార్గము శైలకంధరములఁ గాంతారమధ్యంబులఁ
బదిలంబా? కదియంగ వెంటఁబడవా? త్వన్నామ దివ్యౌషధం
బెదిరఁ ద్రావిరఁ దప్పఁగాకెప్పుడు తండ్రీ! రామ. 53

మ. సకలవ్యాధులడంచు మందులని, యూసఁ వానిసేవింతుర
ద్ధికనఁ ద్వన్మహిమాఢ్యచిత్కలిత సద్దివ్య జగద్బంధుభా
త్మకమాఁగాఁ బెడమార్గమేల నరిగాఁ ద్వన్నామదివ్యౌషధం
బె కడంకఁ దిగఁద్రావఁ దప్పవొకొ? తండ్రీ! రామ. 54

మ. తనుసంబంధము శాశ్వతంబనుచు వెంటఁ వచ్చునంతంబు జా
డ నెఱుంగఁ దలపోయకజ్ఞతనహో! డంబంబునఁ దాఁజరిం
చునరుండెప్డు, కుటుంబపంకమిది తోఁచుఁగాని స్థైర్యంబురా
దెనిమేషంబయినఁ; దయుంగనుము తండ్రీ! రామ. 55

మ. అనయంబుఁ భవదీయ పాదకమలధ్యానాకులస్వాంతతఁ
గని "కృష్ణా" యని విన్నుతించునువిహంగంబాగరుత్మంతుఁడా
తనిభాగ్యంబదిమెంతమోకద! జనుల్ తారెంతఁగాఁ బెద్దలై
యెనయఁ జాలరు నిన్స్మరింపఁగను తండ్రీ! రామ. 56

మ. నిరతంబుఁ ముకుళించిహస్తములనిర్నిద్రాచ్ఛభక్తిఁ "రఘూ
వర! రామా!" యనిత్వత్పదాంబుజసమీపంబందుఁ నిల్చినిన్
స్మరియించుఁ హనుమంతుఁడాతనిదె పుణ్యంబన్న, నేఁగొల్లను
స్థిరతా? నాస్తియుఁ కేల్పుప్రోచెదవా! తండ్రీ! రామ. 57

మ. కలలోనే, న్నినుధ్యానముఁ జలుపఁగాఁ గాంక్షింప
కున్నట్టిమూ
ఢులెయైశ్వర్యములందుచుందురుగద, టాటోపమున్నలేకెప్పుడున్
దలఁపన్ మ్రొక్కఁగనున్న వారలుమహాదారిద్ర్యభారంబులో
నిలజీవింతురిదేటిచోద్యమయ? తండ్రీ! రామ. 58

మ. తానీక్షించుచునుండ నెందఱో తనుత్యాగంబునుం బొందనే
శేనిన్ జావకతప్పదంచెఱిఁగి యద్దే తేర నున్నంతటన్
మేనన్ గంపము భీతిదుఃఖము తలన్ మిన్నద్దయల్గానుగా
దే!నన్నా స్థితిఁబొందనీయకుమి, తండ్రీ! రామ. 59

శా. కష్టంబుల్ ఘటియిల్లినంతటనె సిగ్గాపాడవర్ధించి వి
స్పష్టంబయ్యెవితీతినంతటనె నీజాడన్ గనంబోరు, ఛీ!
దుష్టుల్ లోకులు పాపపంకజలధిన్ దోఁగాడుచున్నారిసి !
యిష్టావాప్తికి మూలమీవవక తండ్రీ! రామ. 60

మ. నరకంబెక్కడనోయటంచు మదిలోనన్ దల్పఁగానేల? యీ
ధరనేయున్నది వ్యాధిరూపకమునన్ దారిద్ర్యభావంబునన్
నరులన్ బిల్చుచుఁబిప్పిచేయుమనినన్ ధ్యానించుటేస్వర్గమౌ
నెఱచిత్తంబున నిన్నుఁగొల్చెదను దండ్రీ! రామ. 61

మ. గతజన్మంబుల నెన్ని పాపముల నేఁగావించియున్నాఁడనో
నతత్రాహీన దరిద్రభూత కృతకష్టప్రక్రియన్ దోఁగి నీ
హితవున్ జేయఁగనోచనైతిఁ దరమే దేనిన్ భరింపఁగాఁ
ని తల్లడబెచెనకన్ దరిద్రతను దండ్రీ! రామ? 62

మ. కులమా! లెక్కకురాదు, మానము! చెడుఁ శోభా!
మనోవానమై
యలరుఁ, గిరితియా! హీనశక్తి, యుపనిందా! నెత్తి పైకెక్కుచు
ట్టలయందుఁ మతిమిత్రులందునగు బాట్లా! లెక్కకుఁ మిరిచునీ
యిలపై కష్టదరిద్రజాతునకుఁ దండ్రీ! రామ. 63

మ. ధనకాంతామణి పాదపద్మములఁ జేతఁ బట్టిరయొత్తంగ భ
క్తినిమందస్మితకాంతులుఁ దిశలవద్దీపింప నాసేతు శీ
తనగాంతంబు ఘనీభవించెఁ దొలివిద్యాకాంతయానాఁడొ వ
న్నెనుగోల్పోయి ధనాంగనఁ గొలుచుఁ దఁడ్రీ! రామ. 64

మ. ధనమూలంబుజగంబటంచుమునుఁ బెద్దల్ చెప్పియున్నారలా
ధనకాంక్షఁ నరుఁడేయకార్యమునకేఁదాఁ జొచ్చుఁ జేకూరెదేఁ
ధనమెంతేని మదించి గర్వమున మాన్యశ్రేణిఁ గారించు నె
త్తినఁగొండ్లుండుటఁ బైనఁజూవులగుఁ దండ్రీ! రామ. 65

మ. అరయఁ జేనెఁదుపొట్టకై వెతలలోనాప్రొద్దులుఁ బోవునం
దు,రుజల్ దుఃఖములుఁ సుఖంబులగునెందుఁ జూడఁజిత్తంబును
స్థిరతఁ జెందదు నాపురాకృతముచేఁ జింతించెదఁ నిన్ను నా
నెఱసుల్ ద్రోచి కృపఁ గనఁ వలయుఁ దండ్రీ! రామ. 66

మ. అనఘాత్మా! యురసోలనూకలకునై యీజన్మమీదేహ మొ
క్కనికిఁ విక్రియముఁ భానర్పఁ తిరుగంగావాడవాడఁ గొనం
గనుఁబూనండొకఁడైన, విద్యయును లెక్కఁ రాదు, దుర్విద్యనే
ర్చినవారల్ యజమానులౌకతనఁ దండ్రీ! రామ. 67

మ. అకటా! చిత్తముస్థైర్యముఁ గనదు, దుర్వ్యాధుల్ బలంబౌను దో
షక్షుర్జంబుమనోవ్యథల్ మిగుల సంప్రాప్తించెడిన్ మృత్యువో
సికచేఁబట్టియులాగుచున్నయది నిన్ జింతింపగాఁ గాలమి
ద్దెకదా! "శ్రీరఘురామ! రామ!" యని తండ్రీ! 68

మ. గడియన్ వచ్చెడుసంగతుల్ తెలియఁగాఁగాదెప్డు దెవ్వానికిన్
వడివిజ్ఞానము లేదు భూతమునకున్ ప్రాణంబులన్ దాల్పఁగాఁ
బుడమిన్ గారణమేమొ, నాటకములౌపోల్పంగ సంసారముల్
విడువంజాలము మోక్షమీయఁగదె తండ్రీ! రామ. 69

శా. అజ్ఞానాంధతమాబ్ధినిన్ మునిగి హృద్యంబై మహాత్వంబు సౌ
విజ్ఞానంబతిదూరమైచనగ నుర్విన్ గామలోభాదులన్
బ్రజ్ఞాధుర్యతఁ గోలుపోతికట! నానాకష్టముల్ కల్గెడిన్
జిజ్ఞాసన్ నినువేడుచుంటినయ, తండ్రీ! రామ. 70

శా. ఆయుర్దాయము నూటయిర్వదనిప్రాయంజాలెనార్యాళి గా
నీ యిష్టో విపరీతముఁ గనియెనే యెవేళకేమో మహా
పాయంబున్ గమనించి సంతతము నిన్ బ్రార్థింతు దీపంబునం
దే యేమేన్నవరించుకోవలదె? తండ్రీ! రామ. 71

మ. పొసఁగన్ గష్టములెన్నియేనియు సుఖంబుల్ లేకచూపట్టనీ
రసమై కాపురమెల్ల వేళలఁదుదన్ రాదండహస్తుండు దా
నుసురుల్ చేకొనమోసగించియెటులోనుండంగ యత్నించుఁబో
యెసఁగన్ ప్రాణముతీసిపెట్టెడయొ తండ్రీ! రామ. 72

మ. అరిషడ్వర్గమునాఁగఁ గుంజరములా యారున్ మనీషాసరో
వరమున్ జొచ్చి కలంతపెట్టెడిని నెబ్భంగిన్ గజానీకమే
డ్తైఱ నేలంగలవాఁడనో తెలియకుండెన్ ద్వత్పాదాంభోజ భ
క్తిరతిన్ బొందక సద్దయాంకుశము, తండ్రీ! రామ. 73

శా. ఆశాపాశమనంతదీర్ఘమయి వే యాకాశమున్ దాఁకి పై
నాశాంతంబులనంటిచుట్టి యిఁక బ్రహ్మాండంబునందెందుఁబో
లేశంబా నవకాశముండమి మదిన్ దృప్తిన్ గనంజాలకా
"యీశా!"యంచు దరిత్రి వ్రాలుగద! తండ్రీ! రామ. 74

శా. కాంతాపుత్రులుతల్లిదండ్రులు మొదల్ గాఁగల్గుచుట్టాలపై
నెంతో మక్కువయుండెఁ దీరదు వయస్సెంతైనఁ జెల్లంగనా
స్వాంతంబద్ది కలంతఁజెందెడిని నిన్ ధ్యానింపగాలేదు "మ
న్నింతున్ నిన్న"ని సత్కృపన్ బలుకు తండ్రీ! రామ. 75

శా. శ్రీరాముండొక రాజమాత్రుఁడని భాషింతున్ జనుల్
కొందఱా
తీఱన్ నేఁబరికించితిన్ దుదకుబుద్ధిన్ దోఁచె నే శక్తియా
ధారంబై జగమంతప్రానినదో యద్దానిన్ వచింతున్ మదిన్
"శ్రీరామా"యని యాత్మకింపగుట, తండ్రీ! రామ. 76

శా. దేవుండాద్యుఁడనామకుండభవుఁడున్ దివ్యుండజుండున్ గుణా
భావుండౌఁగద, పేరుపెట్టిపిలువన్ భాష్యంబనా; నెమ్మదిన్
భావింతున్, బయిఁజెప్పినట్టులు, జగద్వ్యాప్తంబునౌ చిత్తునే
నే వేళన్ స్మరియింతు "రామ"యని తండ్రీ! రామ. 77

శా. "శ్రీరామా!" యనిభక్తిపూరిత మనశ్శ్రీమీరఁ
బ్రార్థించి న
ద్ధీరుల్ పల్వురు మోక్షముం గనిరి పృథ్విన్ దానినీక్షించి నీ
పైరాగంబున నీపదాబ్జయుగ సేవన్ జేయ నిచ్ఛించితిన్
"శ్రీరామా! రఘురామ! రామ!" యని తండ్రీ! రామ 78

శా. సౌఖ్యాసక్తత స్వర్గలోకమును విస్తారంబుగాఁ గోరి బ్ర
హ్మాఖ్యన్ దత్త్రిలు జ్ఞానమూర్తివని నీ యాధ్యాత్మిక ప్రాభవ
వ్యాఖ్యానంబులఁ జెప్పుచుండ్రు విబుధుల్ వాగ్మాధురిన్
గ్రోలుచున్
నీఖ్యాతిన్ స్తుతియింప నావశమె, తండ్రీ! రామ. 79

మ. ఒకశీతాంశుఁడు వారికుంభములలో నొక్కొక్కఁడై
తోఁచు పో
లికలో కేశుఁడనేకనామముల నీ కేర్పడెన లోకాళికే
లికయై భిన్నమతంబులన్ జెలఁగు నారీతిన్ విచారించి ని
న్నెఁకఁ బ్రార్థించెద సద్దయం గనుము తండ్రీ! రామ. 80

మ. తొలిజన్మంబునఁ జేసినట్టి యఘబృందంబుల్ గాన సారస్య మ
న్నలవంబేనియు లేక సత్ప్రభల చింతన్ జెందఁగాఁ జేసెనిన్
దలఁతున్ నెమ్మది, గానసంయుత కవత్వప్రాభవం బిచ్చి యీ
యిలపై నెవ్వగఁ బాపి ప్రోవుమయ, తండ్రీ! రామ. 81

శా. ప్రాయంబిర్వది కించుమించయినఁ బూవట్టున్
గుటుంబంబొగిన్
హేయంబై సరకప్రపంచమునయి మొంతేనిన్నుఁ బ్రార్థింతునా

మాయన్ దోఁచ కళలంతఁ బాపియఘముల్ మన్నింపుమా! దక్కనీ
వే యిష్టంబులిడన్ ముముక్షులకుఁ దండ్రీ! రామ. 82

మ. విపులంబైన జగంబున్ సర్వమును నడ్పింపం బరుల్ దేనికె
ల్లపుడున్ లోనయి మాధ్యమానసులకున్ లభ్యంబుగా త్రైశ
క్తివరంబాద్యము జ్ఞానమూలము ధరిత్రిన్ గల్గుమార్గంబు ల
న్ని పరీక్షింపఁ బరాత్మనీవగుదు దండ్రీ! రామ. 83

మ. భ్రమమై పుట్టినదాది దుర్జనుల సావాసంబునన్ దోఁచు దు
ష్టమనోవృత్తిన్ భవదార్చనన్ జరుగు యజ్ఞస్థానమందుంచ భ
క్తిమెయిన్ గాల్వఁగఁ బోఁదు కుక్క కుధరిత్రీ రాజ్యమిప్పించుచో
నెముకల్ మెక్కుట మానఁగాఁగలదె తండ్రీ! రామ. 84

మ. మదమాత్సర్యములాది శత్రువులు కంపంబొందు
దాపింప, లో
నదరున్ దగ్గఱఁ గ్రూరజంతువులు, డాయన్ జెంత భీతిల్లు దు
ర్మదపాపంబులు, జంకుచుండు దరి జేరన్ దుష్టగ్రహంబుల్, సదా
యెదలో నెంచిన 'రామ, రామ' యని తండ్రీ! రామ. 85

మ. ధనమంతన్ వ్యయపెట్టి 'రామ! రఘునాథా! మాధవా!'
యంచు జిం
తనముల్ జేసిన, బంధనాలయము లోన్ బెట్టి నీ వెంతొ చి
క్కునగష్టంబులఁ బెట్టి వానికి వినా గోపన్న కాఁబట్టి తా
నైను నేఁ దాళఁగఁజాలఁ బ్రోవవలెఁ దండ్రీ! రామ. 86

మ. తెరపై గూల్చియుఁ దోలుబొమ్మలను బ్రీతిన్ గాథలన్ జెప్పి క్ర
చ్చ ఆడించెడు వాని భాతిని ధరాచక్రంబునన్ జీవకో

టిరహిన్ గల్పనచేసి యాటలననాడింపంగ దక్షుండ వీ
వెరమానాథ! భవార్తిమాన్పవలెఁ దండ్రీ! రామ. 87

శా. కాలంబా! కలిరాజపాలితము, లోకంబందు దుష్టాంబుదు
శ్శీలంబార్యజనాపవాదము బుధశ్రేణిన్ ఖలత్వంబహో!
చాలన్ గల్గుధనాధికారములు నీచప్రాప్తంబు లౌచుండనే
లీలన్ నేర్తు సుఖంబుగా మనఁగఁ దండ్రీ! రామ. 88

శా. దేహారోగ్యము లేదునాకెపుడు, భక్తిన్ నిన్ను బూజించుచున్
గేహంబందున నుందునా? యనివభుక్తిన్ గష్టముల్ గల్గు నీ
దేహార్థంబయి పొట్టచేతఁ గొనియే దేశాలపాలాదు స్వా
మీ! హా! దుర్భరమాయెఁ గాపురము తండ్రీ! రామ. 89

మ. క్షణమాత్రంబునినున్ స్మరింపక యెమోక్షంబెట్లు పొందంగలం
డు నరుండెల్లప్పుడింద్రియంబులకు సంతోషంబుచేకూర్చు చు
న్నను కాపంబగునట్టి వానికిని సంతాపంబుఁ బాపంగ భ
క్తిని నీనామమె తారకంబగును దండ్రీ! రామ. 90

శా. సంసారాంబుధినిన్ దరింపగనినున్ నీశా! తారకంబీవ, వి
ద్వాంసుల్ ప్రత్యహమున్ భజింతురిల, వార్తత్రాణపారీణ! నిన్
శంసింతున్ సతతంబు భక్తిమెయి విశ్వాసంబు నుంజూప వే
హింసింపన్ యముఁడేగుఁదెంచు నెడఁ దండ్రీ! రామ. 91

మ. అవనిన్ గల్గు సమస్తజీవ తతికాయా జాతకంబుల్ లిఖిం
తే వయారే! నిగమాంత వేదియయినన్ దుర్వారకాల ప్రభా
వ విశేషక్రియ పట్టికంగడవ నావంతేని సమర్థుండు కాఁ
డెవఁడేన్ జక్రము నీకథా సరళి తండ్రీ! రామ. 92

మ. అవనిన్ దంతివిహీనవార్తలు,లసద్యంత్రంపుగానంబు, పై
న విమానంబు,మహాబ్ధిస్టీమరు,జలాంతర్గామి,రైల్ బండి,యిం
పవుసీ సీమయు,(దటిద్బలంబుజనుఁడా హా!సృష్టిఁగావించెఁగా
నవిధాతృక్రియ నేమెఱుంగుఁజుమి తండ్రీ! రామ. 93

శా. ఓకల్యాణగుణప్రపూర్ణశరధీ! ఓసర్వలోకప్రియా!
ఓకారుణ్యరసప్రసిద్ధచరితా! ఓవిశ్వగర్భాత్మకా!
లోకాలోకవరా!ప్రశాంతరవిభూ! లోకేశ్వరా! దేవ!రా
వే! కాపాడవె! భక్తవత్సలతఁ దండ్రీ! రామ. 94

శా. ఓసర్వాంతరగామి!ఓగుణనిధీ! ఓయాదిమధ్యాంతహీ
నా! పర్వేశ్వర? ఓపురాణపురుషా! నాళీకగర్భాండమా
హా! సర్గస్థితి నాశముల్ గనుచు దేవా! నీమహత్వంబుచే,
శేసాష్టాంగనతుల్ పొనర్చెదను దండ్రీ! రామ. 95

శా. దేవా!యీభువనంబునీవలనవ్యాప్తిన్ జెందెనీరూపబహుళా!
యీవిశ్వంబునమస్తమీశ్వర! కృపాబ్ధీ! బుద్బుదప్రాయుఁడన్
నీవేదిక్కు జగన్నివాస! యభవా! నిర్నిద్రతేజస్క! రా
వే! వాత్సల్యతనన్ను నేలగదె? తండ్రీ! రామ. 96

మ. తనయంగంబులలోనిక్రొవ్వుమవెలిన్ దాఁబుచ్చుకూర్మంబు
పోల్కినిసిరేకుజగంబులీవు విజకుక్షింబూనుచున్ వాంఛగ
ల్గినవేళన్ వెలిఁబుత్తువే భవభయోద్రేకంబుచే బాపు శే
రినవాడన్ గనుణింపఁ గావలయుఁ దండ్రీ! రామ. 97

మ తనయంతన్ వలఁబన్ని యుందముగ, వంతన్ ద్రిమ్మంగు సాలీడు పో
ల్కిని బ్రహ్మాండము సృష్టిసేసి మరలన్ లీనంబు నీగర్భమం
దునఁగావింతువు దివ్యమంగళతనూ! ద్వంద్వముల్ మోక్షభ
క్తిని బ్రార్థింతు ననుగ్రహింపగదె తండ్రీ! రామ. 98

మ. ఉపయోగార్థము కుంభకారుఁడొగి నెన్నో రీతులన్ కుండలె
న్నో పొవర్చున్ గద ద్వేషరాగములఁదానుల్లంబునన్ బూనఁడ
ట్లే పరీక్షింపఁగ బంచభూతయుత సృష్టిన్, బక్షపాతంబు మా
ని పరిపాలనముల్ బొనర్చెదువు; తండ్రీ! రామ. 99

మ. ఉదకంబెట్టుల నెండమావులను లేదో, యట్లె సంసార సం
పదలో సౌఖ్యము లేదు; భ్రాంతివలన వర్తించుచున్నారల
య్యది యాత్మానుభవంబునన్ దెలిసి బ్రహ్మానందముల్ బొందని
న్నెదలో నన్ జనముల్ స్మరింపవలెఁ దండ్రీ! రామ. 100

మ. ఎది ప్రేమాస్పదమౌ యదే జగతి నెంతే జింతకున్ మూలమౌఁ
గద! సంసారము మేడిపండు కరణిన్ గాన్పించు, నీసూత్రముల్
హృదయంబందిడి, దివ్యపంచనెడి భ్రాంతిన్ జచ్చు కీటంబు పో
ల్కిఁదగన్ శోకనివారణాంతింపవలెఁ దండ్రీ! రామ. 101

శా. ఓశక్తీశ్వర! ఓమహాగుణనిధీ! ఓహో! జగన్నాథ! దే
వా! లోకంబులకీవ ప్రాణమవు, నీయందున్న శక్తిత్రయీ
లోలత్వంబు సమస్తసృష్టి కరుణాలోకాళి సారించి న
న్నేలన్ రమ్మనమస్కరించెదను దండ్రీ! రామ. 102

మ. శునకంబెవ్వఁడు చెడ్డవస్తువులఁదెచ్చున్ జిత్తమస్త్రీతలం
బునదుర్మార్గవిచారముల్, గనులకుఁజొప్పింపఁబచ్చిద్గముల్
గనపించున్ జగమంతపచ్చగ, మనఃకంపంబుఁ జాంచల్యబు
ద్ధివిభంజింప, నమస్కరించెదను దండ్రీ! రామ. 103

మ. జనవాగ్నిన్ బురికొల్పి దారసమిధల్ సంధించి పుత్రానిలం
బునమండించి కుటుంబపాత్రమున, నీవున్ జొన్న వేలాలభం
గినను వేఁచుదు తప్తమయ్యెఁ దనువీక్లేశంబు సైపంగఁజా
లిన సామర్థ్యములేదు ప్రోవవలెఁ దండ్రీ! రామ. 104

మ. పరగన్ సర్వసుఖంబునన్ బడివకప్పన్ బోలె బెక్ బెక్ మటం
చటుతున్ మృత్యుభయంబునుండియెటులేన్ప్రాణాలఁ కాపాడుకో
వెరవేదుండదు, నేలవచ్చితిని, బృధ్విన్ వీడి యొందేగుచుం
టిరమేశా! యనలేమెటుంగఁగడ! దండ్రీ! రామ. 105

శా. దేవా! విశ్వము నీమహత్వములబోధించున్ విమర్శింపనీ
వేవిశ్వంబును విశ్వమూరగు, దయాభృత్తూ! నినున్ నమ్మితిన్
నీవేదిక్కు కుటుంబరోగమును వర్ణింపంగ నాశక్యమే!
యీవే చిత్సుఖమున్ ద్రుతంబుగను దండ్రీ! రామ. 106

శా. నీనామస్మరణంబులన్ జలుప్రుచున్ నీశక్తిఁగీర్తించుచున్
నీనిర్హేతుకసత్కృపాజలధిలో నిత్యంబుగుప్పింకెట్టుచున్
నీనోముల్ పొసరించుచున్ హృదయమున్ నీకర్పణంబిచ్చితిన్
దీనుండన్ శరణంచువాఁడనుదుఁ దండ్రీ! రామ. 108

మ. శశిసంచారగతిఁ గణింప రుధిరాక్షు జ్యేష్ఠ శుక్లత్రయో
దశినైనంబున శాలివాహనశకాబ్దంబుల్, గుణోపాయ స
ద్వసుభూముల్ శతకంబు వ్రాసితిమి సద్భక్తిక్రియా వేళతఁ
విశదద్వంద సుఖంబులీయఁగదె! తండ్రీ! రామ. 108

మ. ప్రధితార్వేలని దూఁగు లాదిపుడి అబ్రాజ్వంశ రాకాసుధా
విధుబుఁ జానకిసీత రామనుతులౌ న్వేంకట్రమేశానుజుల్
విదితప్రక్రియ వీరరాఘవుఁడుఁ దీవిఁ సూర్యనారాయణుం
డిది నీకర్పణచేసి రందికొను తండ్రీ! రామచంద్రప్రభూ. 109.

శ్రీరామచంద్ర పరబ్రహ్మార్పణమస్తు.